RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 269

శుక్రవారం
సెప్టెంబర్ 26, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి

2లో..

- 'చిప్ టు షిప్' మనమే తయారు చేయాలని ఆకాంక్ష
- ఉత్తర్ ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన 2025ను ప్రారంభించిన ప్రధాని
- ఆత్మనిర్భర భారత్ వైపునకు దేశం సాగాలి: మోదీ



# మేక్ ఇన్ ఇండియాకు ప్రయారిటీ

**వేద న్యూస్, డెస్క్:**


అన్ని రంగాల్లోనూ స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' తయారీకి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చిప్ నుంచి షిప్ వరకు ప్రతిదీ భారత్ లోనే తయారు చేయాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. భారత్ తన భవిష్యత్ ప్రయాణంలో స్వదేశీ ఆర్థిక వ్యవస్థగా మారడంపై ఎక్కువగా దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. దేశంలో వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి తమ ప్రభుత్వం అనవసరమైన నిబంధనలను తొలగించిందని వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్ అంతర్జాతీయ ట్రేడ్ షో-2025ను ప్రధాని మోదీ గ్రేటర్ నోయిడాలో ప్రారంభించారు. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ, భారత్-రష్యా బంధం వంటి పలు అంశాలపై మోదీ మాట్లాడారు.

**- పరిశోధనా రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు పెట్టాలి**

దేశీయంగా ఉత్పత్తి అవుతున్న ఉత్పత్తుల విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతి పౌరుడు స్వదేశీ మంత్రాన్ని అవలంభిస్తున్నారని, వ్యాపారులు ఈ మంత్రాన్ని గర్వంగా స్వీకరించాలని కోరారు. స్వదేశీ డిజైన్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితులను సృష్టించాలని అభిప్రాయపడ్డారు. పరిశోధనా రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. ఆవిష్కరణలు జరగకపోతే ప్రపంచం ముందుకు సాగదని, అలాగే వ్యాపారాలు ఆగిపోతాయని చెప్పారు. నేడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి అని, ఆయన మనకు అంత్యోదయ మార్గాన్ని చూపించారని కొనియాడారు. అంటే ఆఖరి వరుసలో ఉన్న వారికి అభివృద్ధి ఫలాలు చేరాలని ఉపాధ్యాయ సామాజిక సందేశాన్ని ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. ఫిన్ టెక్ రంగంలో తీసుకున్న కొన్ని మైలురాయి కార్యక్రమాల ద్వారా భారత్ పురోగతిని చూస్తోందని అభిప్రాయపడ్డారు.

**- యూపీలో ఒక రక్షణ కారిడార్ ను నిర్మిస్తాం**

భారత్ ఫిన్ టెక్ రంగం సమ్మిళిత అభివృద్ధిని బలోపేతం చేసిందన్నారు. యూపీఐ, ఆధార్ వంటి




ఆవిష్కరణలు ప్రతిచోటా కనిపిస్తున్నాయి. మాల్ లో షాపింగ్ చేసినా లేదా టీ విక్రేత అయినా వారిద్దరూ



మానసిక క్షోభకు గురవుతున్న

# గ్రామ కార్యదర్శులు

- నిధులు కొరతతో పల్లెల్లో లోపించిన పారిశుధ్యం
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ

**వేద న్యూస్,నల్లబెల్లి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు నిధులు కేటాయించకపోవడంతో ఉత్సవాలను నిర్వహించేది ఎలా అని గ్రామ కార్యదర్శి తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలకు సరిపడా నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించక పోవడంతో పల్లెల్లో పారిశుధ్యం లోపించిందన్నారు. నిధులు కేటాయించకపోవడంతో బతుకమ్మ పండుగ నేడు కలతప్పిందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించేవారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా బతుకమ్మ ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేయాలని, నాయకుల ఆర్థిక స్థోమతను బట్టి ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పిలుపునిచ్చారు.

పంచాయతీలకు నిధులు కేటాయించక పోవడంతో డీజిల్‌కు డబ్బు లేక ట్రాక్టర్లు నడపడం లేదని, బ్లీచింగ్, పౌడర్ ఫాగింగ్, వీధిలైట్ల మరమ్మతులు చేపట్టడం లేదని తెలిపారు. రెండేళ్లుగా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక పంచాయతీలలో పాలకమండలి లేక బతకమ్మ ఉత్సవాలు కల తప్పాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన కారణంగా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్పులు తెచ్చి పారిశుధ్య పనులు చేస్తున్నట్లు తెలిపారు.

# వేగవంతంగా వ్యర్థాల తొలగింపు చేపట్టాలి

**వేద న్యూస్, వరంగల్ :**

డివిజన్ లలో వేగవంతంగా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం సందర్భంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధి ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కన్నె మూల గణపతి ఆలయ ప్రాంతం నిర్వహించిన "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" ప్రోగ్రాం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వీధులను ఊడ్చి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా చెత్త తొలగింపు పై చేపట్టిన అవగాహన ర్యాలీ లో మేయర్ కమిషనర్ పాల్గొన్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమం 2017 నుండి కొనసాగుతుందని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ /అక్టోబర్ మాసాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కార్యక్రమంలో భాగంగా ఒక ప్రాంతం లో ఏడు రోజుల కంటే ఎక్కువ కాలం పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించడంతోపాటు ఆ ప్రాంతాన్ని అందంగా తీర్చి దిద్దడం జరుగుతుందని అన్నారు. వార్డులలో గార్బేజ్ వల్ణరేబుల్ పాయింట్స్( జీ వి పి) లను శుభ్రం చేసుకోవడంతో పాటు మళ్ళీ ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చూడడం స్వచ్ఛతాహి సేవా ప్రధాన ఉద్దేశం అని ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమ నిర్వహణ లో భాగంగా పారిశుధ్య, అర్బన్ మలేరియా,డి ఆర్ సి సి సిబ్బంది పాల్గొని ఆరు నెలలుగా పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి తొలగించడం జరిగిందని ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడంతో పాటు అక్కడ మొక్కలు నాటడం( ప్లాంటేషన్)జరుగుతుందని కేవలం ఈ కార్యక్రమాలే కాకుండా సఫాయి మిత్రల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ క్యాంపు ఏర్పాటు తో పాటు జనసంచారం ఉండే ప్రాంతాలైన పార్కులు ఆలయాలు హాస్టల్ లలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతాలను శుభ్రంగా చేయాలని జీరో వేస్ట్ కార్యక్రమంలో భాగంగా నగరంలో ఏమైనా సభలు సమావేశాలు శుభకార్యాలు ఫంక్షన్ లు జరిగినప్పుడు సింగిల్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా చూడడంతో పాటు తడి పొడి చెత్తను వేరుగా సేకరించి తడి చెత్తతో కంపోస్ట్ ఎరువును తయారు చేయడమే కాకుండా పొడి చెత్తను రీసైక్లింగ్ కు పంపించడంతో పాటు ఆయా డివిజన్లో ఉండే ఎన్జీవోలు



స్థానిక కాలనీ అసోసియేషన్లు స్వయం సహాయక మహిళా బృందాలు (ఎస్ హెచ్ జీ) అందరినీ భాగస్వాములను చేస్తూ నగర పరిశుభ్రతకు దోహదం చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ లో మేయర్ కమిషనర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు హెల్త్ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే అందరికీ ఆరోగ్యం




**వేద న్యూస్, వరంగల్ :**

స్వచ్ఛ మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా ఏవి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చారిత్రాత్మ కిలా వరంగల్ లో ఆర్కేలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా మరియు ఏవివి ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛ మహోత్సవంలో భాగంగా "ఏక్ దిన్ ,ఏ గంట, ఏక్ సాత్ "అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి చారిత్రాత్మకమైన ఈ ప్రదేశంలో పాల్గొనడం మనందరి అదృష్టమని పరిశుభ్రతతోనే మనం అందరం ఆరోగ్యంగా ఉంటామని ఇంటిని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మనకు ఈ సీజన్లో వచ్చే రోగాలు ముఖ్యంగా దోమల నుండి వచ్చే రోగాలు ఆ పరిశుభ్రతతోనే వస్తాయని కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ ప్రోగ్రాంలో పాల్గొని తమ ఇంట్లో, వాడలో చుట్టుపక్క ప్రాంతాల్లోనీ ప్రజలను చైతన్య పరచవలసినదిగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ముఖ్య ఆఫీసర్ హెచ్ ఆర్వె ఆరు దేశాయి, అసిస్టెంట్ ఆర్కియాలజీ ఆఫ్ ఇండియా ఇంజనీరు కృష్ణ చైతన్య, కన్జర్వేషన్ అసిస్టెంట్ గోల్కొండ గోల్కొండ ఎం మల్లేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, గైడ్ రాజు సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్ ,సాత్విక్, చిరంజీవి, శివ, ఫయాజ్, సాయి హర్షిత్, క్రాంతి, మన్మిత ,నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుపై ప్రయాణం..

# నరకప్రాయం



**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామానికి మెట్‌పల్లి పట్టణం మధ్య ఉన్న ప్రధాన రహదారి సింగాపూర కెనాల్ దాటిన తర్వాత రోడ్డు ఉపరితలం దెబ్బతిని లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీనివల్ల వాహనదారులు ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షాకాలం గుంతలలో వర్షపు నీరు చేరి రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మరాయి. రాత్రి సమయం అయితే వాహనదారులు ఈ గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రావడానికి ఆలస్యం అవుతుందని, లోతైనా గుంతలు ఏర్పడటం వల్ల ఆటోలో ప్రయాణం చేయడం దిన దిన గండంగా మారినప్పటికీ ఆర్%ఘ%బి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రయారిటీ

యూపీఐని ఉపయోగిస్తున్నారు. భారత్ లో మ్యాన్యుఫ్యాక్చరింగ్ అయ్యే మొత్తం ఫోన్లలో 55శాతం ఉత్తర్ ప్రదేశ్ లోనే తయారవుతున్నాయన్నారు. యూపీలో ఒక రక్షణ కారిడార్ ను నిర్మిస్తామన్నారు.

**– మేము ఇక్కడితో ఆగబోవడం లేదు**

అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడటంతో ప్రజలపై పన్ను భారం మరింత తగ్గుతుందని ప్రధాని మోదీ తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జీఎస్టీలో ఇటీవలి నిర్మాణాత్మక సంస్కరణలు దేశ వృద్ధికి కొత్త రెక్కలు తొడిగాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశకు ఒక ముఖ్యమైన అడుగుగా 2017లో జీఎస్టీని అమలు చేశామని పేర్కొన్నారు. దీన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం పరోక్ష పన్ను విధానంలో సంస్కరణలను ప్రవేశపెట్టిందని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత మళ్లీ ఈ ఏడాది సెప్టెంబర్ లో జీఎస్టీ విధానంలో మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. "మేము ఇక్కడితో ఆగబోవడం లేదు. ఆర్థిక వ్యవస్థ మరింత బలపడటంతో పన్ను భారం తగ్గుతూనే ఉంటుంది. దేశ ప్రజల ఆశీర్వాదాలతో జీఎస్టీలో సంస్కరణలు కొనసాగుతాయి. దేశం ఒక శక్తివంతమైన రక్షణ రంగాన్ని అభివృద్ధి చేస్తోంది. భారత్ స్వావలంబన సాధించాలి. పరిశోధన, ఆవిష్కరణలలో పెట్టుబడులను పెంచాలి అని నరేంద్ర మోదీ తెలిపారు.

# మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షుడిగా మద్దుల

**వేద న్యూస్, హుజురాబాద్ ప్రతినిధి:**



కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రం లో మున్నూరు కాపు యూత్ మండల స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ మీటింగ్ లో మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్ ని నియమిస్తూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రం అందించారు. తన నియామకం పట్ల ప్రశాంత్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం ను వీణవంక లో మరింత బలోపేతం చేస్తానని, తన నియామకం కి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లి నుండి ఏంపిడిఓగా ఎంపికైన శ్రీలేఖ

**వేద న్యూస్ మెట్ పల్లి:**



బాజోజి శ్రనివాస్-వినోద ల పుత్రిక శ్రలేక ప్రశాంత్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపీడీఓ గా ఉద్యోగం సాదించిందని కృషి ఉంటే మనుషులు సాధించలేనిది ఏదీ లేదు అనటానికి శ్రలేక నిదర్శనం శ్రలేక మోదట పంచాయతీ కార్యదర్శి గా ఉద్యోగం లబించిన ఉన్నత విద్య పట్ల మక్కువ తో మల్లీ చదివి గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంట్(ఇరిగేషన్ డిపార్ట్మెంట్) ఉద్యోగం సాధించారు.అయిన తన యొక్క సాదన ఆపకుండా వారు ప్రస్తుతం గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపీడీఓ గా ఉద్యోగం సాదించారు. నేటి యువత కు శ్రలేక ఒక ఆదర్శం కావాలని కోరుకుంటున్నారు.

# మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ల చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు.సొంత ఇల్లు కల సాకారం అవుతుందన్న ఆనందంతో లబ్ధిదారులు పాలాభిషేకం చేసారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని పనిని ఈ ప్రజా ప్రభుత్వం చేసిందని,మా కలలను నిజం చేసింది అని,జీవితాంతం కాంగ్రెస్ ప్రభుత్వానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి రుణపడి ఉంటాం అని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేపల్లి సతీష్,గ్రామ అధ్యక్షుడు సాగరం కనకయ్య,జూలపల్లి సంపత్ రావ్,దయ్యాల కొమురయ్య,జోగు శంకర్,సాగరం రవి,దమ్మ మల్లిఖార్జున్ మరియు ఇళ్ల లబ్ధిదారులు గజ్జెల రాజు,తడక రాజు,పొన్నం శ్రీనివాస్,ముందుగంటి మధుసుధన్ రెడ్డి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అట్ల బతుకమ్మ సంబరాలు

**వేద న్యూస్, చొప్పదండి:**




స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పండుగ అని, దీన్ని తెలంగాణ ప్రజలు ప్రపంచములో ఎక్కడున్నా ఎంతో ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతి నీ ప్రతిబింబించే ఈ పండుగని తెలంగాణ ఆడపడుచులు ఆట పాటలతో జరుపుకుంటారు. ఆ తరువాత కళాశాల విద్యార్థినిలు బతుకమ్మ పాటలతో, కోలాటం తో ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డైరెక్టర్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్, వెంగళ హరిప్రసాద్, అధ్యాపక బృందం స్వప్న, జగన్, రాజేశం సతీష్, మౌనిక, రేఖ, వందన, లావణ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేరుకే పెద్ద మండలం..అభివృద్ధి లో శూన్యం

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఇల్లంతకుంట పేరుకే పెద్ద మండలం అభివృద్ధిలో మాత్రం శూన్యమని సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మండలం అభివృద్ధి చెందడం లేదన్నారు.అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత స్వార్ధ రాజకీయాలకు బానిసలుగా మారుతూ ప్రజా సమస్యలను విస్మరించడం సరైంది కాదన్నారు.రానున్న రోజుల్లో స్వార్ధ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు.మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపెల్లి సత్యనారాయణ మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దసరా పండగా సందర్బంగా లబ్ధిదారులకు వెంటనే పంపిణి చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున లబ్ధిదారులను, ప్రజలను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చిరించారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి


**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు . అనంతరం దీన్ దయాల్ ఉపాధ్యాయ నీ స్మరించుకుంటూ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవిత సారాన్ని గుర్తు చేశారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ స్థాపకులలో ఒకరు. ఆయన జీవితం ఏకత్వం, మానవతా భావన, అంత్యోదయ సిద్ధాంతాల స్పష్టమైన ప్రతీక. విద్యార్థులు, యువత , ప్రజల జీవితాలను మార్గదర్శకంగా మార్చిన ఆయన సిద్ధాంతాలు, సూత్రాలు ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ఇస్తాయని వారు కొనియాడారు.పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ విద్యారంగంలో చేసిన సేవలు, సామాజిక సదుపాయాల పట్ల ఆయన ఇచ్చిన దృష్టి, మానవతా సూత్రాలపట్ల ఆయన ప్రతిబద్ధతపై ప్రత్యేకంగా స్పష్టంగా చెప్పారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచనలు, సమాజంలోని అసమానతల నివారణకు మార్గం, అందరికీ సమాన అవకాశాలు ఇవ్వడం వంటి విలువలను ప్రతిబింబిస్తాయని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, యువర్ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, భూత్ అధ్యక్షులు బాసాని నవీన్ ,గొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ట్రక్కింగ్ క్యాంప్ ఎంపికైన ఎల్బి విద్యార్థులు

**వేద న్యూస్, వరంగల్:**



స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ నుండి ఇద్దరు నేషనల్ ట్రక్కింగ్ క్యాంప్- తిరుపతికి వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్,తెలంగాణ డైరెక్టరేట్ ఎన్సిసి పర్యవేక్షణలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి కొండల్లో జాతీయ పర్వతఃరోహణ క్యాంపు లో ఎల్బీ కళాశాల నిఖిల్ మరియు ఎం. రామ్ చరణ్ పాల్గొంటున్నారని 25 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 3 వరకు కొనసాగే ఈ క్యాంపు తమ కళాశాల క్యాడేట్స్ పాల్గొనడం సంతోషంగా ఉందని పర్వతహరోన క్యాంపులో మంచి ప్రతిభ కనబరిచి, కళాశాలకు వరంగల్ కు మంచి పేరు తీసుకురావాలని మరియు ఇతర క్యాడట్స్ కు, విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉండాలని ప్రిన్సిపల్ వారిని అభినందించారు. అభినందించిన వారిలో కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ మరియు సెక్రెటరీ వినయ్ కుమార్ ఉస్మాని గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సభ్యులు మరియు ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం ప్రిన్సిపాల్ కార్యాలయంలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుంచుకుంటే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుతారు

**వేద న్యూస్ డెస్క్:**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండల కేంద్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌తో ఎమ్మెల్యేలు రాగమయి దయానంద్ , రాందాస్ నాయక్ , జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి రూ.75 లక్షలతో నిర్మించిన షాదీఖానా ప్రారంభోత్సవం మరియు రూ. 75 లక్షలతో అంబేద్కర్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఆషా ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందిస్తోన్న డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి కు అభినందనలు. ఈ కాలేజీలో అడుగు పెట్టగానే నేను చదువుకున్న రోజులు గుర్తు కొచ్చాయి. పదో తరగతి పాసైన తర్వాత ఇంటర్ ఇదే కాలేజీలో చేరాను. ఇక్కడికి మూడున్నర కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం నుంచి రోజూ నడిచి వచ్చే వాడిని. మా నాన్నను సైకిల్ కొనివ్వమంటే రెండు నెలలు పట్టింది. మాది మధ్య తరగతి రైతు కుటుంబం. కాలేజీ నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత వ్యవసాయ పనులు చేస్తుండే వాడిని. ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టి ఈరోజు ఈ స్థాయికి ఎదిగాను. మంత్రిగా మీకు సేవ చేసే అవకాశం దక్కినందుకు అదృష్టవంతుడిని అన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థుల్లో చాలా మంది వ్యవసాయ నేపథ్యం నుంచి వచ్చిన వారే ఉన్నారు. తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుంచుకుంటే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుతారు. వారి ఆశయం నెరవేరుతుంది. కష్ట పడే స్వభావం ఉంటే సాధ్యం కానిదేది ఉండదు. విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి ప్రాధాన్యత నిస్తోంది. విద్యార్థులు కోరినట్టుగా 15 రోజుల్లోపే ఇక్కడ హాస్టల్, డిజిటల్ స్కిల్స్ నేర్చుకోవడానికి ఏర్పాట్లు చేస్తాం. పర్మినెంట్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేసుకుందాం. ఈ కాలేజ్ స్టూడెంట్ గా ఈ ప్రాంత అభివృద్ధి కోసం నా వంతుగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం మార్కెట్ యార్డులో నిర్వహించిన మన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నించింది. ఈ సందర్భంగా ఆడబిడ్డలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలియజేశారు

# ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్, జయంతి సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్, వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగున ఉన్నవారికి తొలి ప్రయోజనం చేకూరాలనే అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి " ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని తెలియజేసిన మహోన్నతమైన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ,ఆయన జీవితమంతా దేశానికి అంకితమై, గ్రామీణాభివృద్ధి, స్వదేశీ భావన,అలాగే సమాజంలోని చివరి మనిషి సంక్షేమం కోసం కృషి చేశారు. వారి జయంతి సందర్భంగా ఆయన ఆలోచనలను స్మరించడం అంటే సమగ్ర అభివృద్ధి, నైతికత, స్వావలంబన పట్ల మన కట్టుబాటును నూతనంగా గుర్తుచేసుకోవడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు బొంగాని అశోక్ గౌడ్, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, రాజూరీ కిరణ్, మెరుపుల గంగాధర్, కళ్యాణం అనిల్ ,సావనపెల్లి అనిల్, చిలుముల రమేష్, రాచర్ల రాజేశం, నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం షాపుల రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు

**- జిల్లాలో మొత్తం 48 దుకాణాలు - గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు - కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను గురువారం కలెక్టర్ చేపట్టారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారిగా డ్రాను తీశారు.

ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు
14, 28, 34, 40, 43

గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు
02,15,17,18, 33,36,38,46,48వి

ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించను న్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయను న్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.




# 25,100 దిగువకు నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల్లో వరుసగా నాలుగోరోజూ అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. హెచ్-1బీ వీసాలపై ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. విదేశీ మదుపర్ల అమ్మకాలూ ఇందుకు తోడయ్యాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్, ఐటీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీలు డీలాపడ్డాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ 25,100 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 81,917.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,102.10) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,607.84 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 386.47 పాయింట్ల నష్టంతో 81,715.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 112.60 పాయింట్ల నష్టపోయి 25,056.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3762.83 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పెరిగిన బీమా కంపెనీల మోసాలు

**వేద న్యూస్ డెస్క్:**



అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పి టల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుంచి 40సంవత్సరాల వయస్సు గల పాలసీదారు లు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలో ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం. తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయా లపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమా నాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురి చేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువతరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమా ధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టి ంచే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.

# ఎఫ్ఎంసీజీకి జీఎస్టీ తంటా




న్యూఢిల్లీ: జీఎసటీ రేట్ల తగ్గింపు అమలు చేయడం ఎఫ్ఎంసీజీ కంపెనీలకు పెద్ద తలనొప్పిగా మారింది. చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో రూ.10, రూ.5, రూ.2 ఎంఆర్‌పీకి అమ్మే వస్తువుల ధర ల్ని, జీఎసటీ 2.0 సంస్కరణలతో పావ లా నుంచి 55 పైసల వరకు తగ్గించి అమ్మాల్సి వస్తోంది. అయితే తగ్గిన ధరలకు సరిపడా చిల్లర లేక అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాలు, గ్రామీణ ప్రజల నుంచి ఈ సమస్య ఎక్కువగా ఉందని రిటైల్ వ్యాపారులు చెబుతున్నారు. సాధారణంగా ఎఫ్ఎంసీజీ కంపెనీలు రెండు నెలల వినియోగానికి సరిపడా వస్తువులను మార్కెట్‌లో విడుదల చేస్తుంటాయి. జీఎసటీ రేట్ల తగ్గింపుపై ఈ నెల మొదటి వారంలో గానీ కంపెనీలకు స్పష్టత రాలేదు. నవంబరు వరకు మార్కెట్‌లో విడుదల చేసే వస్తువుల ఎంఆర్‌పీ ధరలను కంపెనీలు ఇప్పటికే ముద్రించేశాయి.

# సినిమా రేట్లపై వివాదం..

**వేద న్యూస్ డెస్క్:**

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన సినిమాకు సంబంధించి టికెట్ రేట్లపై తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మూవీ యూనిట్‌కు తాత్కాలిక ఊరట లభించింది. ఈ రోజు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, సినిమా టికెట్ ధరలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రేపటి వరకూ సస్పెండ్ చేసింది. కాగా, ఇటీవల సినిమాకు ప్రత్యేకంగా టికెట్ రేట్లు పెంచుకునేందుకు, బెనిఫిట్ షోలు నిర్వహించేందుకు అనుమతి ఇస్తూ తెలంగాణ సర్కార్ మెమో జారీ చేసింది. అయితే, ఈ మెమో.. సాధారణ టికెట్ ధరలతోపాటు అదనపు ఛార్జీలు వసూలు చేసి ప్రేక్షకుల నుంచి ఎక్కువ ఆదాయం సంపాదించుకునేందుకు వీలు కల్పిస్తుంది. అయితే, ఈ నిర్ణయంపై నమోదైన కేసును పరిశీలించిన తెలంగాణ హైకోర్టు మెమోను తాత్కాలికంగా ఆపేసింది. ఈ ఉత్తర్వులు ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఉన్నాయని, ప్రేక్షకుల హక్కులను దెబ్బతీస్తాయని స్పష్టం చేసింది. అయితే, నేడు సినిమా రేట్లపై యూనిట్‌కు హైకోర్ట్‌లో స్వల్ప ఊరట దక్కింది. సినిమా రేట్లపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ రేపటి వరకు సస్పెండ్ చేసింది.


# ఈ ఎస్టిఐసి సదస్సుకు ఎంపికైన డా.పుల్ల సమ్మయ్య

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన డా. పుల్ల సమ్మయ్య ఇంజనీరింగ్ లో ఆధునిక పరిశోధనలు సాంకేతిక ఆవిష్కరణలకు గాను ఈ ఎస్‌టిఐసి - 2025 ప్రతిష్టాత్మక సదస్సుకు భారత ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ ప్రతిష్టాత్మక సదస్సు నవంబర్ 3 నుండి నవంబర్ 5వ తేదీ వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించనున్నారు. డా. సమ్మయ్య సీనియర్ సైన్స్ టెక్నాలజీ లీడర్స్ (45 సంవత్సరాల పైబడిన వర్గం) విభాగంలో ఎంపికయ్యారు. ఇంజనీరింగ్ పరిశోధనలో ఆధునిక పదార్థాలు, కంపోజిట్లు, సాంకేతిక ఆవిష్కరణలో ఆయన చేసిన విశేషమైన కృషిని గుర్తించి గౌరవించి ఆయన్ను ఎంపిక చేశారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు ముఖ్యఅతిథిగా భారత ప్రధానమంత్రి హాజరై శాస్త్ర సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడంతోపాటు దేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ఏ విధంగా ముందంజలో పయనిస్తుందని తదితర విషయాలపై ప్రసంగించనున్నారు. ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, టెక్నోక్రాట్లు, ఆవిష్కర్తలు పాల్గొననున్నారు.

# ఉపాధ్యాయునికి షోకజ్ నోటీస్



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER :: JAGTIAL
Present: Sri K.Ramu., M.A., B.Ed.,

SHOW-CAUSE NOITCE

Rc.No.2309/A2/2025 Dated:24.09.2025

Sub: School Education – An adverse news published with a caption "Vidyarthini kottina Upadhayayudu" against Sri Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl:Medipally, Dist:Jagtial– Show Cause Notice - issued – Reg.

Ref: News Published in Vartha and Praja Jyothi on 23.09.2025.

******

An adverse news published with a caption "Vidyarthini kottina Upadhayayudu" against Sri Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl:Medipally, Dist:Jagtial alleging that he is misbehaving with children, he is beating the class student and creating disturbance in the School administration which violates the CCA conduct rules 1964.

In view of the above, Sri Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl:Medipally, Dist:Jagtial is directed to Show Cause as to why disciplinary action should not be initiated against him for his misconduct also negligence in discharging duties. His explanation should reach the undersigned within (03) days from the date of receipt of these orders, otherwise it will be construed that there is no explanation to be offered from his end and suitable disciplinary action will be initiated against him as per CCA rules 1991.

Sd/- K.Ramu,
District Educational Officer (FAC)
Jagtial

To
Sri Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl:Medipally, Dist:Jagtial through the Headmaster ZPHS Katlakunta, Mdl:Medipally
Copy to the Headmaster ZPHS Katlakunta, Mdl:Medipally.

//t.c.f.b.o//

SUPERINTENDENT

**వేద న్యూస్, మెట్ పల్లి :**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చోటుచేసుకున్న ఒక దురదృష్టకర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి హోమ్ వర్క్ చేయలేదనే కారణంతో గణితశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థులను ఆఫీస్ గదిలోకి పిలిచి ఇష్టమొచ్చినట్లు శారీరక శిక్ష విధించారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ విద్యార్థులను కొడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అని తల్లి తండ్రులకు చెప్పటానికి కూడా విద్యార్థులు భయపడుతున్నారు అని ఉపాధ్యాయునిపై డీఈఓ కు ఫిర్యాదు చేయగా డీఈవో ఎల్.రాము ఫిర్యాదు పై స్పందించి గణిత శాస్త్ర ఉపాధ్యాయునికి షో కజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

# తెలంగాణకు డబుల్ అలర్ట్

**వేద న్యూస్ డెస్క్:**

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

వేద న్యూస్

శుక్రవారం సెప్టెంబర్ 26, 2025

# హిండెన్‌బర్గ్ నివేదిక భారతీయ సంస్థలపై దాడి:



**వేద న్యూస్ డెస్క్:**

షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలు కేవలం అదానీ గ్రూప్‌ను టార్గెట్ చేసుకోలేదని, అవి భారతీయ కంపెనీలపై చేసిన దాడేనని గౌతమ్ అదానీ అన్నారు.ఇటీవల స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరాధారమని, అదానీ గ్రూప్, దాని కంపెనీలకు క్లీన్‌చిట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బుధవారం కంపెనీ వాటాదారులకు రాసిన లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. అదానీ గ్రూప్‌ను బలహీనపరిచేందుకు హిండెన్‌బర్గ్ ఈ రకమైన ప్రయత్నం చేసింది. తమ సంస్థ పునాదులు ధృఢంగా ఉండటంతో సవాళ్లను అధిగమించింది. హిండెన్‌బర్గ్ నివేదిక అదానీ గ్రూప్‌పై విమర్శ మాత్రమే కాదు. అంతర్జాతీయంగా ఎదగాలని కలలు కనే భారతీయ సంస్థల ధైర్యసాహసాలకు ఇది ప్రత్యక్ష సవాలు. అయితే, సెబీ నిర్ణయంతో ఎప్పటిలాగే సత్యం గెలిచిందని అదానీ లేఖలో అన్నారు. ఈ పరిణామాలతో అదానీ గ్రూప్ ఆశయాన్ని పదును పెట్టడం ద్వారా, మనదేశ భవిష్యత్తు కోసం స్కేల్, వేగం, స్థిరత్వంతో ముందుకెళ్లాలనే బాధ్యత పెరిగిందని లేఖలో పేర్కొన్నారు. ఈ వారం ప్రారంభంలో దర్యాప్తు చుట్టూ ఉన్న అనిశ్చితి తొలగిపోయింది. రెండు సంవత్సరాలకు పైగా మాపై ఉన్న అపరాధ మేఘం తొలగిపోయిందని అదానీ అన్నారు. కాగా, అదానీ గ్రూప్, కంపెనీలపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలను ఈ నెల 18న సెబీ క్లియర్ చేసింది. అదానీ గ్రూప్ కంపెనీల్లో స్టాక్ మానిప్యూలేషన్, అకౌంటింగ్ ఫ్రాడ్ జరిగినట్టు చేసిన ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేసింది.

# మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

**వేద న్యూస్ డెస్క్:**



తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా చూపిన చొరవను, కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరించినందుకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ స్పందిస్తూ.. సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని, కానీ సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు ప్రయోజనాలు రానున్న కాలంలో ప్రజలందరికీ తెలుస్తాయని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. కాగా, బతుకమ్మ కుంట వేడకలకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

# బంగారం ధర రూ.2 లక్షలకు చేరుకుంటుందా? ట్రేడ్ నిపుణులు ఏం చెబుతున్నారంటే?

**వేద న్యూస్ డెస్క్:**

బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఈ ఏడాదిలోనే బంగారం ధరలు ఏకంగా 50శాతం పెరుగుతూ మగువలకు షాక్ ఇచ్చాయి. వెండి సైతం 55 శాతం పెరిగింది.తాజాగా బంగారం ధర రూ.1,17,570కి చేరుకున్న సంగతి తెలిసిందే. కాగా రాబోయే రోజుల్లో బంగారం ధర రూ.2 లక్షలకు చేరుకుంటుందని వార్తలు వస్తున్నాయి. అంతర్జాతీయంగా అమెరికా, ఇంగ్లండ్ లాంటి దేశాలలో ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పుల కారణంగా బంగారంపై పెట్టుబడులు ఎక్కువ అవుతాయని, కాబట్టి బంగారం ధర పెరుగుతుంది కానీ తగ్గే అవకాశమే లేదని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. 2020 నుండి 2025 వరకు గోల్డ్ ధర రెట్టింపు అయ్యిందని మరో మూడు నాలుగేళ్లలో ఇది రూ.2 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా వచ్చే ఏడాదే గోల్డ్ ధర మరో 15 నుండి 20 శాతం వరకు పెరగవచ్చని అభిప్రాయపడుతున్నారు. రాబోయే కాలంలోనూ వరల్డ్ ఎకానమీలో పెద్దగా మార్పులు ఉండే అవకాశం లేదని, ట్రెండ్ ఇలానే కొనసాగితే కచ్చితంగా బంగారం ధరలు రూ.2లక్షల మార్క్ చేరుకుంటాయని చెబుతున్నారు. అయితే కొంతమంది ప్రస్తుతం బంగారం ధరలు పెరిగాయని, భవిష్యత్ లో తగ్గుతాయని



అనుకుంటున్నారు. కానీ ట్రెండ్ ప్రకారం తగ్గే అవకాశమే లేదని ఇంకా పెరుగుతాయి కాబట్టి కొనుగోలు చేయాలని అనుకుంటే ఇదే మంచి సమయం అని నిపుణులు సూచిస్తున్నారు.

# పన్నులు మరింత తగ్గిస్తాం.. ప్రధాని మోడీ మరో గుడ్ న్యూస్



**వేద న్యూస్ డెస్క్:**

జీఎస్టీ సంస్కరణల అమలుతో దేశంలో జీఎస్టీ బచత్ ఉత్సవ్ కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ తీపి కబురు చెప్పారు. జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని మేము ఇక్కడితో ఆగిపోవడం లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే ముందుకు సాగుతామని పన్నులను క్రమంగా తగ్గిస్తామని చెప్పారు. ఇవాళ యూపీ గౌతమ్ బుద్ధ నగర్?లో ఇంటర్నేషనల్ ట్రేడ్ షో-2025 ను ప్రారంభించిన మోడీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2014కు ముందు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు దేశ ప్రజలకు అబద్ధాలు చెబుతూ వచ్చాయని ధ్వజమెత్తారు. మేము అధికారంలోకి వచ్చాక దేశ ప్రజల ఆదాయాలను పెంచామన్నారు. నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వృద్ధికి కొత్త ఊతం ఇస్తుందని, ఈ మార్పుల ద్వారా జీఎస్టీ రిజిస్ట్రేషన్ మరింత సులభతరం అవుతుందని, పన్ను వివాదాలు తగ్గుతాయని, ఎంఎస్ఎంఈలకు వేగంగా రిఫండ్లు అందుతాయన్నారు. చిప్ నుంచి షిప్ వరకు అన్నీ భారత్‌లోనే ఉత్పత్తి చేయాలని తమ ప్రభుత్వం భావిస్తున్నదని ప్రధాని చెప్పారు. భారతంలో తయారు అయ్యే మొత్తం మొబైల్ ఫోన్లలో 55 శాతం యూపీలో తయారవుతున్నాయని. సెమీకండక్టర్ రంగంలో యూపీ భారత్ యొక్క స్వావలంబనను మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. ఇతర దేశాలపై భారత్ ఆధారపడటాన్ని తగ్గిస్తున్నామని వెల్లడించారు. డిఫెన్స్ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నారమని రష్యా సహాయంతో ఏర్పాటైన ఫ్యాక్టరీలో త్వరలోనే ఏకే-203 రైఫిళ్ల తయారీని ప్రారంభిస్తామన్నారు. యూపీలో ఒక రక్షణ కారిడార్ నిర్మితమవుతున్నదని తెలిపారు. కాలపరీక్షలతో మన బంధం మరింత బలోపేతం అవుతోందని రష్యాపై మోడీ ఈ సందర్భంగా ప్రశంసలు కురిపించారు. ఈ ట్రేడ్‌షోకు రష్యా భాగస్వామ్య దేశంగా ఉన్న నేపథ్యంలో ప్రధాని మోడీ రష్యా అంశాన్ని ప్రస్తావించారు.

# సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

**వేద న్యూస్ డెస్క్:**

బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పించాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయినప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు. తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృస్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు. ఆయన ఆంధ్రపత్రిక, భారతి పత్రికలద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు. మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు. మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రివద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమీందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్లమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సమయానికి పంచ.కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణశాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌడూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు. మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు. తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు. బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు.1912లో కలకత్తా సంస్కృత విద్యా పీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు “పురాణ వాచస్పతి” అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073